# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

## మహబూబ్‌నగర్ నారాయణపేట

బుధవారం 11 అక్టోబర్ 2023 WEDNESDAY, OCTOBER 11, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 12


- ఉమ్మడి జిల్లా విభజనతో ప్రత్యేక గుర్తింపు
- ఐదు జిల్లాలు ఏర్పాటైనా తరగని ఆదరణ
- మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేల సహకారంతో అభివృద్ధి పరుగులు
- పెరిగిన తలసరి ఆదాయం
- ఐటీ హబ్, అమరరాజా కంపెనీ, బైపాస్‌తో సొబగులు
- ఎడ్యుకేషన్, టెంపుల్, మెడికల్, టూరిజం హబ్‌గా..

నారాయణపేట పట్టణంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్




సెంటర్ స్ప్రెడ్‌లో..

విద్యుత్ కాంతుల్లో మహబూబ్‌నగర్ కలెక్టరేట్



# పరిపాలనా బిందువు పాలమూరు

ఉమ్మడి జిల్లాలో పాలమూరు సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. మహబూబ్‌నగర్‌తోపాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగుళాంబ గద్వాల, నారాయణపేట ఐదు జిల్లాలు ఏర్పాటైనా తరగని ఆదరణ ఈ జిల్లా సొంతం. విభజన తర్వాత ప్రత్యేక గుర్తింపు పొందింది. 17 మండలాలతో ప్రస్తుతం జిల్లా కేంద్రం పరిపాలనకు కేంద్ర బిందువైంది. ప్రజలకు పారదర్శకమైన పాలన మరింత చేరువైంది. అభివృద్ధిలో జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ జిల్లాపై ప్రత్యేక అభిమానాన్ని చాటడం.. మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో ప్రగతి మెరిసింది.. తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది. జిల్లాకేంద్రం రోజురోజుకూ విస్తరిస్తున్నది. ఐటీ టవర్ నిర్మాణం, అమర రాజా కంపెనీ ఏర్పాటు కానుండడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఎడ్యుకేషన్, టెంపు ల్, మెడికల్, టూరిజం హబ్‌గా రూపాంతరం చెందింది. రహదారులు విశాలంగా.. ఫోర్‌లైన్లు.. సెంట్రల్ లైటింగ్‌తో జిగేలమంటుంటే.. జంక్షన్లు కొత్త రూపును సంతరించుకున్నాయి. ఆకర్షణీయమైన బొమ్మలతో సందర్శకులను కట్టిపడేస్తున్నాయి.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# నారాయణపేట.. ప్రగతి బావుటా

- 32వ జిల్లాగా అవతరించాక నిధుల వరద
- మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్
- రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు
- కొనసాగుతున్న సమీకృత కలెక్టరేట్, జిల్లా దవాఖాన భవన నిర్మాణాలు
- ఎమ్మెల్యేల చొరవతో కనీవినీ అభివృద్ధి

4 & 5

నారాయణపేట జిల్లాగా ఏర్పడిన తరువాత ప్రగతిబావుటా ఎగురవేస్తున్నది. ఎన్నికల సభలో ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ జిల్లాగా ఏర్పాటు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చొరవతో రూ. వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. జిల్లా కేంద్రంలో విశాలమైన రహదారులు, బట్టర్‌ఫ్లై లైట్లు, పార్కులు, ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థలతో నూతన హంగులు అద్దుకున్నాయి. ఒకప్పటి పట్టణానికి.. నేటికి పోలికే లేదన్నట్లుగా పనులు చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా నిర్మించారు.

*- నారాయణపేట, అక్టోబర్ 10*

# 18న సీఎం కేసీఆర్ రాక

- జడ్చర్లలో భారీ బహిరంగ సభ
- సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

8



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్

- చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలి
- ఫేక్ మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తే చర్యలు
- అధికారుల సమన్వయంతో తనిఖీలు చేయాలి
- అల్లర్లు సృష్టిస్తే బైండోవర్ చేస్తాం..
- జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్

8

- ఎన్నిక చెల్లదంటూ వేసిన పిటీషన్‌ను కొట్టేసిన హైకోర్టు
- ప్రతిపక్షాల కుట్రలను బయటపెడతా..
- ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- క్యాంప్ కార్యాలయంలో అభిమానుల సందడి
- పటాకులు కాల్చి.. కేక్ కట్ చేసి సంబురాలు

వివరాలు 8లో..

# న్యాయమే గెలిచింది



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కేక్ తినిపిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు